పత్రికాప్రకటన కాకినాడ, ఆగస్టు 15, 2019.

అభివృద్ధి పై వివిధ శాఖల శకటాల ప్రదర్శన.

గురువారం కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖలు ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పధకాలకు సంబంధించిన అంశాలతో కూడిన శకటాలను ప్రదర్శించారు. ఇందులో దేవాదాయధర్మాదాయ శాఖ వారు అన్నవరం దేవస్థానం ప్రతిరూపంతో శకటం ప్రదర్శించగా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) వారు గ్రామీణాభి పై, పౌరసరఫరాల శాఖ ప్రభుత్వ నూతనంగా రేషన్ బియ్యాన్ని5,10,15,20 కేజీల ప్యాకింగ్ లో కార్డుదారులకు అందించనున్న అంశం పై, గ్రామీణ నీటి సరఫరాల సరఫరా పధకాలపై డిఆర్డిఏ ద్వారా వై.యస్.ఆర్. భరోసా, వై.యస్.ఆర్.పంటల భీమా అంశాలపై రూపొందించిన శకటాలు ప్రదర్శించారు. అలాగే మహిళాభివృద్ధి, శిశుసంక్షేమం, సర్వశిక్షాభియాన్, వ్యవసాయశాఖ, అటవీశాఖ, ఆరోగ్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల వారు తమ తమ శాఖల ద్వారా అమలు జరుగుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై శకటాలు ప్రదర్శ ంచారు. ఈ శకటాల ప్రదర్శనలో సర్వశిక్షాభియాన్ శకటానికి మొదటి బహుమతి లభించగా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ శకటానికి రెండవ బహుమతి, గ్రామీణ నీటి సరఫరా పధకం శకటానికి మూడవ బహుమతి దక్కింది. కన్సులేషన్ బహుమతులు దేవాదాయ శాఖ, అన్నవరం దేవస్థానం శకటానికి, విపత్తులు, అగ్నిమాపక శకటానికి లభించాయి.

వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించిన కలక్టర్ :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా 16 శాఖలచే అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన 26 ప్రదర్శన స్టాల్సును కలక్టర్ సందర్శించి, వివరాలను అడిగి తెల్సుకున్నారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, మహిళాసంఘాల ఉత్పత్తుల ప్రదర్శన , మత్స్యశాఖ , జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రం, ఎస్.సి.కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీస్, రోడ్డు నిబంధనలపై అవగాహన, అటవీ శాఖ, సాంఘిక సంక్షేమం, పశుసంవర్ధక శాఖ, ఆర్.డబ్ల్యూ.ఎస్ ., ఉద్యావనం, వ్యవసాయశాఖ, విద్య, ఎస్ .ఎస్.ఏ., ప్రదర్శనల స్టాల్స్ ఏర్పాటు చేశారు.

వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందజేసిన కలక్టర్ ః

బిసి కార్పోరేషన్ ద్వారా 17మంది లబ్దిదారులకు 17 లక్షలు రుణం, 17లక్షలు సబ్సిడీ మొత్తం 34 లక్షలు, డిఆర్డిఏ ద్వారా 15,576 సంఘాలకు 446.42 కోట్లు బ్యాంక్ లింకేజ్, 8422 మంది సభ్యులకు 41.21 కోట్లు స్త్రీ నిధి రుణాలు, వ్యవసాయశాఖ ద్వారా 8 రైతు మిత్రా జాయింట్ లైబిలిటీ గ్రూపులకు 33.45 లక్షలు అందజేయగా, అలాగే ఎస్.సి కార్పోరేషన్ ద్వారా 22 యూనిట్స్‌కు 31.25 లక్షలు రుణం మంజూరు 30.7 5 లక్షలు సబ్సిడీలను లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. అదే విధంగా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా 111 మంది లబ్దిదారులకు 9 లక్షల 39 వేలు విలువ చేసే వివిధ ఉపకరణాలను కలక్టరు లబ్దిదారులకు అందజేసారు.

( సమాచార శాఖ చే జారీ )